ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

Regd A 309.

ఆంధ్రభూమి చందా

	స్థానికంగా	పోస్టుద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	రు.28–00	28–00	35–20
అర్ధ సంవత్సరానికి	రు.12–00	16–00	18–60
మూడు నెలలకు	రు. 6–25	8–00	9–80

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ 99 అం॥ వరకు కాలం అం॥ 18	4–00
కంటాక్టు 100 అం॥ 12 నెలకు ,,	3–00
కంపెనీలు టెండర్లు కోట్ నోటీసులు ,,	6–00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు ,,	4–00

110827

సంపుటి 4 : సంచిక 106 * సికిందరాబాద్ 18-1-1964 శనివారం * 6 పేజీలు : 7 నయాపైసలు

జాంజిబార్‌లో దౌత్య ప్రతినిధితోసహా అమెరికన్ పౌరులందరి అరెస్టు

వాషింగ్టన్‌తో తెగదెంపులు చేసుకొన్నట్టు అధ్యక్షుడు కరూమే ప్రకటన

జాంజిబార్, జనవరి 17 (రాయిటర్)

దౌత్య ప్రతినిధి పీటర్ తోసహా అమెరికన్ పౌరులందరిని జాంజిబార్ నూతన ప్రభుత్వం గృహ నిర్బంధంలో ఉంచింది.

అమెరికా దౌత్య ప్రతినిధి ఫ్రెడరిక్ పీటర్స్‌తో జాంజిబార్ అధ్యక్షుడు అబిద్ కరూమే స్వయంగా ఈ విషయాన్ని తెలిపారు.

అమెరికాతో జాంజిబార్ ప్రభుత్వ పరస్పరవిరుద్ధ సంబంధాలను తెగదెంపులు చేసుకొన్నదని, తమ తదుపరి చర్యలను గురించి తర్వాత తెలియ చేయగలమని అధ్యక్షుడు కరూమే అన్నారు

"మీరు మా ప్రభుత్వ వ్యవహారాలలో జోక్యం కల్పించుకొన్నారు" అని ఆయన అమెరికా దౌత్య ప్రతినిధితో అన్నారు

ఈ సంభాషణ అంతా ఒక హాల్లో జరిగింది

అధ్యక్షుడు కరూమేతో వచ్చిన విదేశాంగ మంత్రి షేక్ అబ్దుల్ రహమాన్ మహమ్మద్ జోక్యం కల్పించుకొని "ఈ అమెరికన్లతో వ్యవహారం కాదు నాకు మనకు వారితో ఎట్టి సంబంధం లేదు" అని అన్నారు

జాంజిబార్‌లోని అమెరికన్ రాయబారికి "టాంగనికా స్టాండర్డ్" అనే పత్రిక సంపాదకుడు ఈ విషయం తెలిపాడు జాంజిబార్‌లోని ఆ పత్రిక విలేకరి ఈ వార్త పంపారు.

లిఖితపూర్వకమైన హామీ కావాలని ఫిజో పట్టు

ఉండన్, జనవరి 17 (రాయిటర్)

"తన భద్రతకు భారత ప్రభుత్వం లిఖితరూపంలో హామీ" అందిన పిమ్మటనే నాగా రాష్ట్ర భవితవ్యంపై తాను తియుత సమావేశాలు జరిపే నిమిత్తం తాను లండన్‌కు బయలుదేరగలనని ఇక్కడ ప్రవాసంలో ఉంటున్న నాగా విద్రోహుల నాయకుడు ఫిజో ప్రకటించారు.

ఇండియాకు తాను వెళ్ళేయత్నాలు ప్రస్తుతానికి విఫలమైనట్లేనని మ్యాంచెస్టర్ పత్రికలలో వెలువడిన వార్తల పై వ్యాఖ్యానిస్తూ ఫిజో ఈ విధంగా అన్నారు

తన భద్రతపై లిఖితరూపంలో హామీ కావాలని భారత ప్రభుత్వాన్ని కోరాను. తనకా సమాధానం రాలేదని ఫిజో అన్నారు.

భారత ప్రభుత్వ విదేశాంగశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎ ఇమీర్ తో సంప్రదింపులు జరుపుతాను. మన గ్రంథాలు చర్చించిన అనంతరమే నాగా లాండ్ భవితవ్యంపై మనలో చర్చలకు తాను లండన్‌కు వస్తానని ఫిజో వివరించారు

గోరవప్రదంగా ఈ సమస్య పరిష్కారం కావలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

బొంబాయిలో జిన్నింగ్, ప్రెస్సింగ్ ఫ్యాక్టరీల వర్కర్ల సమ్మె

బొంబాయి జనవరి 17 (పి టి ఐ)

స్థానిక జిన్నింగ్, ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలలోని వర్కర్లు వేతనాలు పెంచాలని కోరుతూ గత నాలుగు రోజులను డి సమ్మెనోటీసు నిస్తున్నారు. ధనుర్గోవాలోని రెండు ఫ్యాక్టరీలలోని వర్కర్లుకూడా సమ్మెచేస్తున్నారు.

ఈ తగాదాలో ఒక ఒప్పందం కుదిరేంత వరకూ తమ ఫ్యాక్టరీలను మూసివేయాలని యజమానులు నిర్ణయించారు

రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ పరేంద్ర తిడ్ కేసి ఇలుసుకునేదుకు, మహారాష్ట్ర జిన్నింగ్, ప్రెస్సింగ్ వర్కర్స్ ఫెడరేషన్ సెక్రటరీ, శ్రీ బి జి మెహతా రేపు నాగపూర్ వెళుతున్నారు

సమ్మె సందర్భంలో నిన్న అరెస్టు చేసిన ఇద్దరు వ్యక్తులను నేడు విడుదల చేశారు

ఆర్థికరంగంలో తీవ్రవాదధోరణుల వైఫల్యం

అశోక్ మెహతా ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 17 (పి టి ఐ)

ఆగ్నేయాసియాలో అభ్యుదయ కరం విధానాలు అనుసరించిన దేశాలుకూడా సమత అభివృద్ధిని సాధించలేదనిప్లాని గ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ శ్రీ అశోక్ మెహతా కేడెర్కుడ ప్లాని గ్ కమిషన్ క్లబ్‌లో మాట్లాడుతూ అన్నారు

బ్రహ్మాండమైన పరిశ్రమలను జాతీయ రణపరచటికి ఆర్థికరంగ అభివృద్ధి కుదరలేకపోయిందని. సైనికదళాలను ఉపయోగించేయత్నం జరిగినా ఫలితం అంతగా లేకపోయిందనియన అన్నారు

పాకిస్తాన్‌లో సైనిక నియంతృత్వ పేర్పడి మితవాద విధానాల నవలంబిస్తున్నా ఆర్థికరంగంలో సంతృప్తికరమైన ఫలితాలు కలుగలేదని శ్రీ మెహతా అన్నారు

ఇండోనేషియా పరిస్థితి కూడా అంతే నని మనదేశం ఒకకొత్త పథాలో ముందడుగు వేస్తున్నదనీ శ్రీ మెహతా అన్నారు

మన దేశం మున్ముందు పూర్వాంకంలో కూడా ప్రత్యేక సమస్యల్లో చిక్కుకొనగలదని. ప్లానింగ్‌లో నిమగ్నులై ఉన్నవారు కాము గైకొంటున్న ప్రత్యామ్నాయ ప్రయోజకత్వాన్ని ఉపయోగిస్తున్న సాధనాన్ని గూర్చి తమకు తామే ప్రశ్నించుకోవడం ఎంతైనా అవసరమని ఆయన అన్నారు.

ఢాకా పోలీస్ కాల్పులలో 5 గురి మృతి

కరాచీ, జనవరి 17

ఢాకా నారాయణ్‌గంజ్ ప్రాంతాలలో నిన్న జరిపిన అల్లరి మూకపై పోలీసులు కాల్పులు జరపగా 5 గురు మరణించినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రంలోని 6 జిల్లాలలో పారిశ్రామిక దృక్పథంపై పరిశీలన

న్యూఢిల్లీ జనవరి 17

కేంద్ర లఘుపరిశ్రమల సంఘం, ఆంధ్రప్రదేశ్‌లోని తొమ్మిది జిల్లాలలో పారిశ్రామిక దృక్పథం పరిశీలనను పూర్తి చేసి ప్రభుత్వంలో ఈ పరిశీలన పూర్తి అయిన జిల్లాల పేర్లు ఇవి:- వరంగల్, చిత్తూరు, నిజామాబాదు కర్నూలు, విశాఖపట్నం కాకినాడ— పెద్దపురం పైలట్ ప్రాజెక్టు ప్రాంతంలో కూడా కేంద్ర లఘుపరిశ్రమల సంఘం పరిశీలన జరిపింది.

నెహ్రూ ఆరోగ్యానికి ప్రార్థనలు

జగిత్యాల జనవరి 17

మన భారత జాతి ఏకైక నాయకుడు పండిత జవహర్ లాల్ నెహ్రూ శీఘ్రంగా ఆరోగ్యవంతులై చిరకాలం వర్ధిల్లాలని జగిత్యాల పట్టణములో నేటి 14-1-64 న వందకొండమంది బ్రాహ్మణోత్తములచే పాతప్పాట వీరాంజనేయ దేవాలయములో, విశ్వేశ్వరాలయము శివాలయములో. మార్కెటులోని వెంకటేశ్వరాలయములోను ఉదయం గం 9 నుండి రాత్రి గం 9 వరకు దినమ్ము ఏకాదశ రుద్రాభిషేకములు జరుపబడినవి రాత్రిపూట మార్కెటులోని వెంకటేశ్వరాలయములో జరిగిన పౌర ప్రార్థనలో ప్రభుత్వ అధికారులు పుర ప్రముఖులు పాల్గొని ముక్తకంఠముతో ప్రార్థనలు, భజనలు జరిపినారు

మహారాష్ట్ర ఆర్.టి.సి. సిబ్బంది 1500 మంది సమ్మె

బర్తరఫ్ చేసిన కండక్టరును తిరిగి పనిలోకి తీసుకోవాలని అభ్యర్థన

నాగపూర్, జనవరి 17 (పి టి ఐ)

కండక్టరు డ్రైవర్లతో సహా 1500 మంది. మహారాష్ట్ర రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఉద్యోగులు నేటి ఉదయం నుండి సమ్మెచేస్తున్నారు

గత జనవరి 11 నుండి కార్పొరేషన్ డిపోముందు నిరాహార దీక్ష వహిస్తున్న కండక్టర్ బాబూరావుపల్లార్ గడేని తొలగిస్తూ, పరిపాలకులు జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని కోరుతూ సమ్మెచేస్తున్నారు.

విదర్భ డివిజన్‌లోని జిల్లాలకు వెళ్ళే బస్సులుతాని. నాగపూర్ సిటీబస్సులు కాని, డిపోనుండి బయటకు రాలేదు.

జిల్లాలనుండి నాగపూర్ కు వచ్చే బస్సులు తిరిగి జిల్లాకు వెళ్ళనవి. ఆ బస్సుల డ్రైవర్లు, కండక్టర్లు కూడా ఇక్కడకు వచ్చిన తరువాత తమసమ్మెలో చేరతారని వర్కర్ల ప్రతినిధి ఒకరు చెప్పారు కార్పొరేషన్ పాలక వర్గం తమ కోర్కెలను తీర్చేంత వరకు సమ్మె కొనసాగుతుందని కూడా ఆయన చెప్పారు

కండక్టర్ పల్లార్ గడే తనకు 21 రోజుల వేతనం రావాలని డిమాండ్ చేస్తూ నిరాహారదీక్ష వహించాడు. తనను తిరిగి ఉద్యోగంలోకి తీసుకున్న తరువాత లైన్‌మీదకు పంపకుండా డిపోలో పనిచేయించడానికి 18 రోజులకు, కార్పొరేషన్ వైద్యుడు యిచ్చిన మెడికల్ సర్టిఫికేటుతో సహా సెలవు పెట్టిన మూడురోజులకు, మొత్తం 21 రోజుల వేతనం తనకు రావాలని పల్లార్ గడే కోరుతున్నాడు.

పల్లార్ గడేని నాలుగు సంవత్సరాల క్రితం పనిలో నుంచి తొలగించారని డివిజనల్ కంట్రోలర్ శ్రీ ఆర్. విమిరండా ఎత్తిక ప్రతినిధులకు చెప్పారు దాని పై అతడు కోర్టులో దావా వేశాడు కేసు వాయిదా పడుతూ వచ్చింది. తొలగించబడిన సంవత్సరాలు జరిగింది కోర్టువారు తీర్పునిచ్చేముందే కార్పొరేషన్, పల్లార్ గడేతో రాజీ పరచి అతనిని తిరిగి సర్వీసులోకి తీసుకుంది కార్పొరేషన్ విధించవలసిన సమయం నరించి, పల్లార్ గడే 75 రూపాయల ధరావతును చెల్లించవలసి లేదని ఆదుచేత ఆ పద్దెనిమిది రోజుల వేతనం అతనికి చెల్లించవలసిన అవసరం లేదని అయన అన్నారు. అతను దాఖలు చేసిన మెడికల్ సర్టిఫికేట్‌ను కూడా కార్పొరేషన్ పరిశీలించలేదని అందు వల్ల పల్లార్ గడేకు కార్పొరేషన్ ఏమీ చెల్లించవలసిన అవసరం లేదని శ్రీ మిరండా అన్నారు.

ఖమ్మం జిల్లా రచయితల సమావేశం

(ఆంధ్రభూమి విలేఖరి)

ఖమ్మం, డిసెంబర్ 17

ఖమ్మం జిల్లా రచయితల సంఘం ప్రజాన ఇటీవల స్థానిక వర్తక సంఘ భవనంలో కార్యదర్శి జి. ఉపేంద్రరావు అధ్యక్షతన సాహితీ సమావేశము జరిగినది.

త్వరలో ప్రధానికి సంపూర్ణ స్వస్థత

న్యూఢిల్లీ, జనవరి 16 యు ఎన్. ఐ

ప్రధాని నెహ్రూ తమ పూర్వపు ఆరోగ్యాన్ని శీఘ్రగతిని తిరిగి పొందుతున్నారని ఆయనకు నన్ని హితమైనవారు నేటి సాయంత్రం ఇక్కడ తెలిపారు

ప్రధాని ఆరోగ్య గురించి తెలుసుకొనే నిమిత్తం నేడు పెక్కుమంది ఫోన్ చేసారు. ఫోన్ చేసి ప్రధాని ఆరోగ్యాన్ని విచారించినవారిలో కృపలానీ దంపతులుకూడా ఉన్నారు.

ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు గవర్నరులు చెకోస్లొవేకియా న్యాయశాస్త్ర మంత్రి డాక్టర్ అలాయసీ న్యూమన్ ప్రభుతులుకూడా ప్రధాని ఇటికి ఫోన్ చేసి ఆయన ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.

యేటా 90 కోట్లు విలువచేసే పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి

హైదరాబాద్ జనవరి 16 (ఎ.ఎస్ ఎస్)

ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి పల్లపు నీటి ప్రాంతాలలో పెట్రోలు లభించే అవకాశాలు కేవలం ఊహాత్మకమైనవని రాష్ట్రంలోని యితర ప్రాంతాలలో కూడా పెట్రోలు దొరకటం సాధ్యపడే విషయం కాదని ఇటీవల నూనె సహాయపులుల కమిషన్ జరిపిన భూగర్భ పరిశోధనల వల్ల తెలుస్తూంది

ఇక్కడ జరుగుతున్న అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలో మానె సహాయపులుల కమిషన్ పెవిలియన్ దర్శించిన ఎత్తిక విలేకరులకు భారత దేశంలో పెట్రోలు పరిశోధనాభివృద్ధిని వివరిస్తూ పై వివరాలు వెల్లడించారు.

దేశీయోత్పత్తుల వల్ల 41 శాతం మాత్రమే అవసరాలకు చాలిన పెట్రోలు లభిస్తూందని, మనదేశం ఏటా 90 కోట్ల రూపాయలు విలువగల పెట్రోలుఉత్పత్తులను దిగుమతి చేసుకొంటూందని అయన చెప్పారు.

మైనపు ఉత్పత్తులు, రంగులు, ప్లాస్టికు పొడిమట్టి, పారదర్శనోషణ ద్రవ్యములు, ఔషధములు, క్రిమి సంహారకౌషధములు మొదలైన వాటికి మాత్రమే గాక కృత్రిమ నైలాన్ ఉత్పత్తికి కూడా పెట్రోలు విరివిగా వినియోగించబడుతుందని శ్రీ మానన్ అన్నారు

అంకలేశ్వర్ వద్ద మన్న 1.5 పెట్రోలు బావులవల్ల దేశానికి రెండువేల టన్నులు శుద్ధిచేయని పెట్రోలు లభిస్తూందని, మద్రాసు, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలోను, అండమాన్ దీవులలో బావుల త్రవ్వకం జరుగుతూందని అయన వివరించారు. ఒక పెట్రోలుబావిని త్రవ్వటానికి బాబావు యాభైలక్షల రూపాయలు వ్యయమౌతుంది.

దేశంలో పనిచేస్తున్న మానెశాస్త్ర నిపుణులనుగురించి వివరిస్తూ 1956 నుండి 1963 వరకు 4000 మంది పాంకేతికశాస్త్రప్రవీణులు ఉన్నారని అయన చెప్పారు. వీరిలో 220 మంది శాస్త్ర నిపుణులు విదేశాలలో శిక్షణపొందారు ప్రస్తుతం భారతదేశంలో 786 మంది రష్యన్లు, 258 మంది రుమేనియా 60 మంది జర్మనీ, 5 గురు కెనడా, 5 గురు స్విట్జర్లాండ్, ముగ్గురు అమెరికా, ముగ్గురు ఇటలీ దేశస్థులు, ఫ్రాంసు, ఆస్ట్రేలియా దేశములనుండి ఒక్కొక్కరియంతున పాంకేతికశాస్త్ర నిపుణులు ఉన్నారు.

కలకత్తాలో సహాయ కార్యక్రమాలకు కాశ్మీర్ ప్రభుత్వ విరాళం

కలకత్తా, జనవరి 17 (పి టి ఐ)

కర్ఫ్యూ ఇరకాటం అమలులోనే ఉన్నప్పటికి కలకత్తాలో పౌర జీవితం తిరిగి యథాప్రకారం కొనసాగుతున్నది.

గత రెండు రోజులవలెనే నేడు మూడవరోజుకూడా ఎట్టి దుర్ఘటనలు సంభవించలేదు.

కర్ఫ్యూ కాలాన్ని ఒక గంటసేపు తగ్గించడంతో నేడు వేకువజామునుండే బస్సులు ట్రాములు రాకపోకలు ప్రారంభమైనవి మొత్తంమీదనగరంలో పరిస్థితి మరికొంత మెరుగుపడింది.

నగరంలోని అన్నిదూట్లలో బస్సులు ట్రాములు రాకపోకలు యథాప్రకారంగా సాగుతు డటంతో ప్రభుత్వ కార్యాలయాలు వాణిజ్య సంస్థలలో సిబ్బంది పూర్తిగా నేడు హాజరైనారు.

24 పరగణాల జిల్లాలో కూడా పూర్తిగా ప్రశాంతి నెలకొన్నది.

నిర్వాసితులై నవారికి పునరావాసం కల్పించే కార్యక్రమం జరుగుతున్నది టూటీల ద్వారా అవసరంచేయబడిన వస్తువులకోసం అన్వేషణ జరుగుతున్నది.

కలకత్తా మతకలహాల వల్ల సప్తపదిన వారి పునరావాసం నిమిత్తం కాశ్మీరీ ప్రభుత్వం 50 వేల రూపాయలు కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ నందా ద్వారా విరాళంగా పంపినట్టు విధాన శ్రీ షంసుద్దీన్ బెంగాల్ గవర్నర్‌కు పంపిన లేఖలో తెలిపారు.

ముఖ్య మంత్రి ప్రకటన

అల్లర్ల కారణంగా ఖాళీచేసి వెళ్ళిపోయినవారి ఇళ్ళనుమరొకరు స్వాధీనం చేసుకోవడాన్ని చట్టవిరుద్ధంగా పరిగ

(మిగతా 4వ పేజీలో)

మద్రాస్‌లో కాంగ్రెస్ అధ్యక్షునికి ఘనసన్మానం

(ఆంధ్రభూమి విలేఖరి)

మద్రాస్ జనవరి 17

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నాడార్ ఈ నెల 14న విశాఖపట్నం నుండి విమానంలో ఇక్కడికి తిరిగివచ్చే మీన బాకం విమానాశ్రయంవద్ద మద్రాసు పౌరులు ఆయనకు ఘనమైన స్వాగతమిచ్చారు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ యం భక్తవత్సలం కాంగ్రెస్ అధ్యక్షునిపుష్పమాలాలంకృతునిచేసారు. తర్వాత రాష్ట్ర మంత్రులు తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు, మద్రాస్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయనకు పూలమాలలు వేసారు.

శ్రీ కామరాజ్, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ యం భక్తవత్సలం తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కృష్ణస్వామినాయుడుతో కలిసి కారులో మాంబళంలోని తమ స్వగృహానికి వెళ్లారు పొడుగునా నిలిచివున్న వేలాది ప్రజానీకం శ్రీ కామరాజ్‌ను చూచి జయజయధ్వానాలు చేసారు. పెక్కు ప్రాంతాలలో ఆయనకు పూలమాలలు వేయడం జరిగింది ఊరేగింపు అవతరం పత్యమూర్తి భవనం గ్రౌండ్లలో బహిరంగసభ జరిగింది.

రాయపేటలోని సంగీతజనాదమీ భవనం మండపంలో జరిగిన కాంగ్రెస్ అధ్యక్షుని ఊరేగింపు జనరల్ పీటర్స్ రోడ్లలోని పత్యమూర్తి భవనానికి చేరింది శ్రీయుతులు కక్కన్, భూపరాజ్ రాష్ట్ర మంత్రులు ఊరేగింపులో కాంగ్రెస్ అధ్యక్షుని వెంటవున్నారు. ఊరేగింపు సాగినంత మేర అందమైన అర్చి[illegible] నాదస్వర సంగీతంతో ఊరేగింపుసాగింది. పత్యమూర్తి భవనం గ్రౌండ్లలో జరిగిన బహిరంగ సభకు తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కృష్ణస్వామినాయుడు అధ్యక్షత వహించారు.

పైవేట్ రంగంలో అవినీతి నిర్మూలనకు పారిశ్రామికుల హామీ

మూడు నెలలలోగా "ఇళ్ళు చక్కబెట్టుకోవాలని" తర్వాత దాక్షిణ్యం చూపరని నందా హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 16 (పి టి. ఐ)

కంపెనీల రంగంలో అవినీతికి మూలకారణాలను అవినీతి పద్ధతులను అవలంబించి సాగుతున్నది పరిశీలించి దానిని నిర్మూలించడానికి మార్గాలను సూచించగలమని ప్రముఖ పారిశ్రామికులు నేడు కేంద్ర హోమ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాకు హామీ నిచ్చారు.

అవినీతి నిర్మూలనకు ప్రభుత్వం ప్రారంభించిన ఉద్యమంలో భాగంగా హోమ్‌మంత్రి నిర్మాణం చేసిన ఒక సమావేశంలో వారి హామీనిచ్చారు

బొంబాయిలో త్వరలో జరగనున్న భారత వాణిజ్య పరిశ్రమల మండలి సమావేశం ప్రైవేట్ రంగంలో అవినీతి ఉన్నదోట దాని నిర్మూలనకు కృషి చేయడంలో హోమ్‌మంత్రికి తగు సహకారం అందజేయడానికి ఒక పథకాన్ని సిద్ధపరచాలనని వారు చెప్పారు

రెండు గంటలపాటు సాగిన ఈ సమావేశంలో శ్రీ నందా ఒకప్రకటనచేస్తూ అవినీతి నిర్మూలనకు సమగ్రమైన విధానాన్ని మూడు నెలలోగా ప్రభుత్వం రూపొందించగలదని, ఈ గడువులోపే

(మిగతా 4వ పేజీలో)

బీహార్ సర్వోదయ సమ్మేళనం

పాట్నా జనవరి 17

బీహారురాష్ట్ర సర్వోదయ సమ్మేళనం ఈనెల 26, 27 28 తేదీలలో జరుగుతుంది.

సహకార ప్రాతిపదికపై తెలుగు దినపత్రిక స్థాపనకు యత్నాలు

శ్రీ కొండాలక్ష్మణ్ ప్రకటన

హైదరాబాద్ జనవరి 17

సహకార పద్ధతిని ఒక దిన పత్రికను ప్రారంభించడానికి గల అవకాశాలను గూర్చి హైదరాబాద్ సెంట్రల్ కోఆపరేటివ్ యూనియన్ యోచిస్తోందని, యూనియన్ అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ నేడు వెల్లడించారు.

ఇప్పుడు యూనియన్ ప్రచురిస్తున్న మాస పత్రికను నిలుపు చేసి తెలుగు వార పత్రికను ప్రారంభించామని శ్రీ లక్ష్మణ్ పత్రికా ప్రతినిధులకు చెప్పారు. కొంత కాలం తరువాత దీనిని దిన పత్రికగా మార్చుచేస్తారు.

గత నెలలో రాష్ట్రప్రభుత్వంఏర్పాటు చేసిన రాష్ట్ర సహకార సలహా మండలి, నిర్మాణాన్ని అయన విమర్శించారు.

తెలంగాణా ప్రాంతంలో రాష్ట్రప్రభుత్వం అవలంబిస్తున్న వత్తిపాత విధానం బయల్పడిందని అయన అన్నారు.

తెలంగాణా ప్రాంతంలో జిల్లా స్థాయిలో సహకార సమావేశాలను ఏర్పాటు చెయ్యాలని యూనియన్ ప్రతిపాదించింది. ఈ సమావేశాలు మార్చి నాటికి పూర్తవుతాయి.

ప్రత్యేకతతో చేయువారు :
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT. (P) 632 TL Greens' Advtg.

పంచాంగం

శనివారం
18-1-64

శ్రీ శోభకృత్సం॥ మాఘ శుద్ధ చవితి రాత్రి 8 24 వరకు. తరువాత పంచమి రాత్రి 10-54 వరకు తెల్ల వర్జ్య 7-40 వరకు పునర్వర్జ్యం తెల్లవారుజామున 5.14 మొదలు

వ్యాపారస్తులకు: వెడి బంగారాలు నిలకడ ప్రతిమాలు వడి నూనెదిన మలు ముగింపులు లేక పోగాకు మిను గులు చురుకుగా ఉండవు

రైతులకు — మామూలు దినములు చూచుకొనుట మంచి

మంచి చెడ్డలు - నిత్యకృత్య వ్యవహారాలకు వ్రాసిన సాహిత్యములకు పఠ కార్యాలకు డబ్బు లావాదేవీలకు వరిక సలహాలు పొందుటకు, మానవ పరిచయములకు ముఖ్య కార్యాలకు అనుకూలము ఇతరులకు వాయిలుండుట మంచిదికాదు.

అదృష్ట సంఖ్యలు:- 9-8-1

ఆంధ్రభూమి

శనివారం, 18 జనవరి, 1964

కొత్త పరిస్థితులలో ముఖ్యమంత్రి బాధ్యత

భువనేశ్వర సమావేశ యాత్ర తరువాత ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి రాజధానికి తిరిగి వచ్చి ఒకటి రెండు ముఖ్యమైన ప్రకటనలు చేశారు. మంత్రి వర్గంలో స్వర్గీయ వళ్ళంరాజు స్థానే మరొకరిని తీసుకొనే ఆలోచన ఉన్నటు ముఖ్యమంత్రి తెలియచేశారు. రాజమండ్రి పేరు మిల్లు భవిష్యత్తు పై పానింగ్ కమిషన్ సలహాను కోరినట్లు ఆర్థికమంత్రి వెల్లడించారు.

రాజమండ్రి పేపరు మిల్లు గురించి రాష్ట్ర అసెంబ్లీలోనూ బయట ప్రజారంగంలోనూ తీవ్రమైన తర్జనభర్జనలు జరగడమే కాక, కొంత వరకూ ఉద్రేకాలు కూడా పెరిగాయి. ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించిన వారి పట్ల సంజీవరెడ్డి గారు కాకినాడలో కొంచెం తొందరపాటుతో మాటాడారనే చెప్పాలి. "తృణ ప్రాయులు" వంటి పదజాలం —ఎవరిని ఉద్దేశించి వాడినా— కటువుగానే ఉంటుంది. ప్రజా స్వామ్యవ్యవస్థ అన్నతరువాత రకరకాల అభిప్రాయాలకు తావున్నది ప్రభుత్వానికి దురుద్దేశం అంటగడుతున్నారనే నెపంతో విమర్శకులను దుయ్యబట్టడం అనవసరమనిపిస్తుంది. ఉద్రేకానికన్న నిగ్రహానికే ఎక్కువ బలం ఉంటుందనేది పాలకవర్గం విస్మరించరాదు

ఈ విషయంలో పానింగ్ కమిషన్, జాతీయాభివృద్ధి మండలి— రెండింటి సలహా తీసుకోవడం అత్యంత సముచితం. అనగా ప్రతిపక్షాల విమర్శలో కొంతసబవుందన్న మాట. ప్రతిపరిశ్రమా జాతీయం చెయ్యాలనే నినాదం ఒక ఫ్యాషన్‌గా తయారైన నేటి రోజులలో ప్రభుత్వ రంగంలోని ఒక పరిశ్రమను ప్రయివేటు రంగానికి అప్పగించాలంటే విమర్శ వచ్చి తీరుతుంది:ఐతే- ఒక సిద్ధాంతాన్ననుసరిస్తున్నామనే తుచ్ఛ సంతృప్తి కోసం కోట్ల కొలది రూపాయిలు నష్టపడడం కంటే అభివృద్ధి జరుగుతుందనుకున్నప్పుడు ప్రయివేటు రంగానికి అప్పగించడం ఎక్కువ వివేకం ఐతే యిది నినాదాల యుగం కనుక. పానింగ్ కమిషన్ సలహా ఎలా ఉంటుందో వేచి చూడాలి చిరకాలంగా సద్దుమణగిన మంత్రివర్గ విస్తరణ సమస్య ముఖ్యమంత్రి ఇప్పుడు పైకి తీసి పార్టీలో కొత్త అశలు కల్పించడం దేనికో సరిగా తెలియడం లేదు

ఖాళీని భర్తీ చేయడం అనేది మంత్రుల సంఖ్యకు వర్తింపచేయలేము మంత్రుల సంఖ్య ఎంత ఉండాలి?—అంటే యాభై నుండి తొమ్మిది వరకూ ఎంతైనా ఉండవచ్చును కాంగ్రెస్ పాలకవర్గం పర్వరచిన "సంప్రదాయాలలో" యిదొకటి మంత్రివర్గం అనేది పుష్పకవిమానం వంటిదని పాలకవర్గం రుజువు చేసింది ఎందరు కూర్చున్నా, అదనంగా మరొకరికి చోటుంటుంది. అలా అదనంగా ఉంటూనే ఉంటుంది.

శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన రాష్ట్ర మంత్రివర్గం సాఫీగానే సాగిపోతున్నది. పరిపాలనా సౌకర్యం కోసం అదనపు మంత్రి అక్కరలేదు. పార్టీలో ఐకమత్యం కోసం కొత్త వారిని తీసుకోవాలంటే "కామరాజ పథకం" అనేది ఏమైంది? కథ మళ్ళీ మొదటికొచ్చిందా? ఏదేవీ వ్యామోహాన్ని ఏదలకొట్టడానికే కథా పథకం ఉద్దేశించబడింది! ఐకమత్యం కోసం మంత్రి పదవి యివ్వాలంటే యివ్వకపోతే ఐకమత్యం బీట వేస్తుందా? ఎక్కడున్న కాంగ్రెస్ అక్కడే ఉందన్న మాట సంజీవరెడ్డి అమాత్రం సూచించి వదిలారు కనుక, తెలో కలకలం తప్పదు. ఇదంతా అనవసరమనిపిస్తుంది. పరిపాలనా శాఖల బరువును తగ్గించుకుని జిల్లాలు పర్యటించి ప్రజలలో నవచైతన్యాన్ని తీసుకురావడానికి సన్నద్ధులవుతున్న ముఖ్యమంత్రి యిప్పుడర్థాంతరంగా మంత్రివర్గ విస్తరణ సమస్య గురించిఆలోచించడం పార్టీ ఐక్యత దృష్ట్యా కూడా మంచిది కానేదు.

భారత రాజకీయాలలో కొత్త ఘట్టం ప్రారంభం కానున్నది. స్వాతంత్ర్యం వచ్చినతరువాత మొట్టమొదటి సారిగా, కాకపోతే సర్దార్ పటేల్ నిర్యాణం తరువాత మొట్టమొదటిసారిగా ప్రధాని నెహ్రూ తన బాధ్యతలను కొన్నింటిని యితరులకు అప్పగించడానికి అంగీకరించారు సూచనలను బట్టి చూస్తే, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కేంద్ర మంత్రివర్గంలోకి తిరిగి వెళ్ళడం దాదాపు నిర్ణయమైంది. కొత్త పరిస్థితులలో దక్షిణ భారత దేశం కీలక పాత్ర నిర్వహించక తప్పదు. దక్షిణం అనేసరికి కామరాజ నాడార్, సంజీవరెడ్డి— యీ ఉభయులే; ఇద్దరూ ఆత్మీయులు. ఒకరికొకరు అండగా నిలబడే వారు ఒకరు కాంగ్రెస్ అధ్యక్షులైనారు సంజీవరెడ్డి రాష్ట్రంలో ఉన్నా కేంద్రంలో ఉన్నా, ఉత్తరోత్రా దేశ సుస్థిరతకు సంబంధించిన బాధ్యత ఆయనపై చాలా ఉండబోతున్నది. అంతవరకూ ఖాయం. ఆ దృష్ట్యా, ముఖ్యమంత్రి తన విధానాలను రూపొందించుకోవడం అవసరం.

ప్రభుత్వోద్యోగానికి రోదసీ యాత్రికుడు గ్లెన్ రాజీనామా

అమెరికన్ పార్లమెంటు స్థానానికై పోటీచేసే సూచన

హ్యూస్టన్ జనవరి 17

బహిరంగ రాష్ట్రం నుండి అమెరికన్ సెనేట్ సభానికై పోటీచేసే నిమిత్తం అమెరికన్ రోదసీయాత్రికుడు జాన్ హెచ్. గ్లెన్ అంతరిక్ష పరిశోధనాశాలలోని ఉద్యోగానికి రాజీనామా చేసారు ఆ రాజీనామాను ప్రభుత్వం ఆమోదించింది.

రాజకీయ పర్యావలోకనం

చైనా ఇండియా తగాదాలోకి ఆఫ్రికాను లాగడానికి చౌ యత్నం

ఆఫ్రికాలో చైనా ప్రధాని శ్రీ చౌఎన్ లై పర్యటన ఇంకా పూర్తి కాలేదు కానట్టే వారి పర్యటన ఎంత వరకూ ఫలించినదీ ఇప్పుడే చెప్పడం సాధ్యంకాదు మధ్యధరా సముద్రం దక్షిణ తీరాన నున్న కొన్ని రాజ్యాలలో మాత్రమే ఇంతవరకూ శ్రీ చౌ పర్యటన జరిగింది. వారు ఇక ముందు పర్యటి చవలసి ఉన్నది.

ఇంతవరకూ వచ్చిన సూచనలను బట్టి వారి పర్యటన కొంతవరకూ మాత్రమే ఫలించినదని తెలుస్తున్నది వారు పరుగెత్తించవలసిన కుందేళ్ళలో కొన్ని పరుగెత్తలేదు శ్రీ చౌ కాల్పరచలిచిన టపాసులలో కొన్ని టపాసులు పేలు ఎక్కినది

ఇండియాపై తన "ఆశల"లో యేర్పడిన వక్రీకరణను తొలగించడం చైనా ప్రధానలక్ష్యము చైనా పెట్టిన షరతులపై సంప్రతింపులు జరపడానికి శ్రీ నెహ్రూ విముఖత చూపించినందున అయోమయంలో పడినది చైనా దౌత్య విధానము కనుకనే యీ సంచార లోకి ఆఫ్రికాను లాగవలెనని శ్రీ చౌఎన్ లై యత్నము

ఆఫ్రికా-ఆసియా రాజ్యముల సంప్రదాయమును సంస్కరించి, పరిరక్షించవలసిన బాధ్యత ఉన్నదని చైనా ప్రధాని శ్రీ నెహ్రూ విమర్శించినందున ఆయోమయంలో పడినది చైనా దౌత్య విధానము కనుకనే యీ సంచార లోకి ఆఫ్రికాను లాగవలెనని శ్రీ చౌఎన్ లై యత్నము

ఆఫ్రికా-ఆసియా రాజ్యముల సంప్రదాయమును సంస్కరించి, పరిరక్షించవలసిన బాధ్యత ఉన్నదని

కాశ్మీర్‌లో జనవాక్సీనీకరణను కోరే హక్కు పాకిస్తానుకు లేదు

భుటో ప్రకటనపై లెబనాన్ పత్రిక తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ జనవరి

[illegible] కాశ్మీరులో జనవాక్సీనీకరణను కోరే హక్కులేని. [illegible] అహపడెత్ అన్న మహావీయ పత్రిక వ్రాసింది.

కాశ్మీర్ సమస్య విషయంలో అరబ్బులు పాకిస్తానుకు [illegible] లేదని పాకిస్తాన్ [illegible] ప్రకటనను [illegible] విమర్శించింది. ఈ హక్కు లేకుండా [illegible] పాకిస్తాన్ [illegible] అరబ్బులను [illegible] కాశ్మీర్ సమస్య విషయంలో [illegible] మాత్రం దానికేగాను కాశ్మీర్ సమస్య విషయంలో అరబ్బులు పాకిస్తాన్ [illegible] జరగవలసినవరం లేదు అని [illegible] వ్రాసింది.

అరబ్బుల విషయంలో పాకిస్తాన్ దృష్టిలో గౌరవ [illegible] ఆ పత్రిక ఆదేశం పాలకీ [illegible] ఇండియాకు [illegible] జాతీయ ఉద్యమాలు [illegible] వేసిన [illegible] ఇండియా దేశ [illegible] వల్ల [illegible] అరబ్బులు సర్వత్రత్యముంది అని వ్రాసింది.

కాశ్మీర్ సమస్య గురించి చిన్న చిన్న [illegible] ఇరుగు [illegible] పాకిస్తాన్‌లోని [illegible] కాశ్మీర్‌పై [illegible] భారతదేశం మహాసభలకు [illegible] సహాయంగా [illegible] వచ్చింది అని పేర్కొంది.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి [illegible] సహకారము. భారత దేశ సమస్య [illegible] లోపటానికి కారణాలను [illegible] ఇలా [illegible] ఇండియా [illegible] ఇండియా [illegible] సమస్య [illegible] పాకిస్తాన్ [illegible] ఇండియా [illegible] ఇండియా [illegible] ఇండియా

ముఖ్యమంత్రికి నోటీసు జారీచేయాలని అఖిల పక్ష సమితి నిర్ణయం

హైదరాబాద్, జనవరి 16 (ఎ. ఎన్. ఎస్.)

ఆదివాసుల భూమిలేనివారిని ఉపసంహరించేటట్టు బిజర్లను భూమిలేని లేని పేదలకు పంచేటట్టు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి రాష్ట్ర వ్యాప్తంగా సత్యాగ్రహం ప్రారంభించనున్నట్టు తెలియచేస్తూ ముఖ్య మంత్రికి నోటీసు జారీ చేయాలని అఖిల పక్ష కార్యాచరణ సమితి నేడు నిర్ణయించినది.

ఈ నోటీసు ముసాయిదాకు కార్యాచరణ సమితి రేపు తుది స్వరూపమిస్తుంది.

అఖిలపక్ష కార్యాచరణ సమితి నేటి సాయంకాలం ఇక్కడ సమితి చైర్మన్ శ్రీ తన్నేటి విశ్వనాథం అధ్యక్షతన సమావేశం జరిపి ఈ నిర్ణయం గైకొన్నది.

ఈ సమావేశంలో శ్రీయుతులు టి. నాగిరెడ్డి, సుద్దాల హనుమంతు, మొహియొద్దీన్, పై వి. కృష్ణారావు, బద్దం యెల్లారెడ్డి, భావాని ప్రసాద్, గోపాల్కృష్ణయ్య, కేశవ్ ప్రసాద్, గిరిప్రసాద్, డి. గోవిందరాజులు, పర్వతరెడ్డి, వేముల పల్లి శ్రీకృష్ణ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, వి. విశ్వేశ్వరరావు, పై స్వామి రెడ్డి పాల్గొన్నారు.

డాక్టర్ ఎల్. వి. ఎస్. శర్మ పరిశీలకుడుగా సమావేశానికి హాజరైనారు.

ఆరంభంలో కన్వీనర్ శ్రీ పై వి. కృష్ణారావు సత్యాగ్రహానికై ఇంతవరకు జిల్లాలలో జరిగిన ఏర్పాట్లను వివరించారు.

జనవరి 27న పురపాలక సంఘాధ్యక్షుల మండలి సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16

ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాధ్యక్షుల మండలి వార్షిక సర్వసభ్య సమావేశం జనవరి 27 వ తేదీన జరుగుతుంది. ప్రస్తుతం రాష్ట్ర శాసనసభ జాయింటు సెలెక్టు కమిటి పరిశీలనలోఉన్న మోటార్ వాహన సమగ్ర మునిసిపల్ బిల్లును గురించి ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తారు.

పురపాలక సంఘాధ్యక్షుల చేత కార్యదర్శి శ్రీ కె. నరసింహారావు ఈ బిల్లును పురస్కరించుకొని రూపొందించిన వివిధ నివేదనను గురించి ప్రస్తావిస్తూ కొద్ది మంది సభ్యులుగల కార్యవర్గానికి విస్తృతాధికారములు యివ్వటంవల్ల కలిగే ప్రమాదములు మాని చారు అధికార కేంద్రీకరణవల్ల పురపాలక సంఘ పరిపాలనాయంత్రాంగానికి నష్టమంటే కేంద్రీకరణ అయిన హెచ్చరించారు కేంద్రాన్నట్లు, ఉద్యోగ నియామకాలు మొదలైన విషయాలలో కూడా క్లిష్టతర పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుందని శ్రీ నరసింహారావు మాచించారు

పురపాలక సంఘాధ్యక్షుని అధికారములనుగురించి ప్రస్తావిస్తూ, వివిధశాఖల కృషి సమన్వయ బాధ్యత కార్యదర్శికి పురపాలకసేవాసం అయిన వ్యక్తంచేశారు రత్నప్రభావతి మొదలియార్ కమిటి మాచనను పురస్కరించుకొని కార్యదర్శి యితర అధికారులు, సిబ్బంది మొదలైనవారిని గురించినంపే రహస్య నివేదికను రూపొందించే బాధ్యత పురపాలక సంఘాధ్యక్షులకే వుండాలని, దీనికి అనుగుణంగా సవరణలు తీసుకురావలసి వస్తుందని సమ పర్చరలాలని శ్రీ నరసింహారావు తెప్పారు

మంత్రుల పర్యటనలు

పరిశ్రమలమంత్రి డా. ఎమ్. ఎస్. లక్ష్మీనరసయ్య 17వ తేదీన రాజమండ్రికి బయలుదేరివెళ్లారు. మర్నాడు ఉదయము విరు ఆంధ్ర పేపరుమిల్లును సందర్శిస్తారు. తర్వాత కాకినాడ వెళ్ళి అక్కడ అభువరిశ్రమలపై చర్చాసమావేశాన్ని ప్రారంభిస్తారు. తర్వాత 20 తేదీనాటికి మద్రాసు చేరుకుంటారు అక్కడినుండి చిత్తూరు వెళ్లారు 21వ తేదీన చిత్తూరు జిల్లాలో పర్యటిస్తారు మర్నాడు తిరుపతి వెళ్ళి అక్కడ పరిశ్రమలు, వాణిజ్యశాఖ అసిస్టెంటు డైరెక్టర్ల పాన్తీయ సమావేశంలో (రాయలసీమ ప్రాంత) పాల్గొంటారు జనవరి 28న రాష్ట్ర శిక్షణల సమావేశానికి అధ్యక్షతవహిస్తారు తిరిగి విరు 25వ తేదీనాటికి రాజధానికి చేరుకుంటారు

* * *

మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య జనవరి 16 వ తేదీన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. అక్కడ జనవరి 19, 20 తేదీలలో జరిగే ఎల్. ఎస్. జి. డి. ఉప సంఘం సమావేశంలో పాల్గొంటారు తిరిగి విరు 23 వ తేదీ నాటికి రాజధాని చేరుకుంటారు.

* * *

రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి జనవరి 17 వ తేదీన గుంటూరుకు బయలుదేరి వెళ్లారు తిరిగి జనవరి 20 తేదీ నాటికి హైదరాబాదు చేరుకుంటారు

* * *

పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ ఎ. సి. మల్లారెడ్డి జనవరి 18 వ తేదీన విమానంలో ఢిల్లీకి బయలు దేరుతారు మర్నాడు అక్కడ జరిగే కేంద్ర వరద నిరోధక సంఘం 12 వ సమావేశంలో పాల్గొంటారు. తిరిగి 21 వ తేదీ నాటికి రాజధానికి చేరుకుంటారు.

* * *

ప్రణాళిక సంచాయతీరాజ్ శాఖ మంత్రి డా ఎమ్ చెన్నారెడ్డి జనవరి 16 వ తేదీన ఢిల్లీకి వెళ్తున్నారు. 21 వ తేదీన ఉదైపూర్ కు చేరుకుంటారు.

సప్తమ నౌకాదళం సమస్యపై బొంబాయిలో నిరసన ప్రదర్శనలు

బొంబాయి జనవరి 16 (పి. టి. ఐ)

సప్తమ నౌకాదళం కార్యరంగాన్ని హిందూ మహాసముద్ర ప్రాంతానికి విస్తరించ జేయడానికి అమెరికా ప్రభుత్వం గైకొన్న నిర్ణయాన్ని "తీవ్రంగా" ఖండిస్తూ బొంబాయి కమ్యూనిస్టుకమిటీ లాల్ నిషాన్ పార్టీ నేడు నగరంలో పెద్ద ఉరేగింపుతో ఇక్కడి అమెరికా కాన్సుల్ కార్యాలయానికి వెళ్ళి ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

నాగాలాండ్‌లో పోలింగ్ సమాప్తి

కోహిమా జనవరి 16 (పి. టి. ఐ)

కోహిమా జిల్లాలోని కాలుగు నియోజకవర్గాల్లో వోటర్లుతమహక్కును వినియోగించుకోవడంలో నాగాలాండ్ లో వోటింగ్ నేడు ముగిసింది.

నేడు పోలింగ్ జరిగిన ఘూప్ పాంగి పదరసీ లంగామి ఎకటి పదరసీ లంగామి రెండు చిజామి నియోజక వర్గాలలో పోలింగ్ ముమ్మరంగా జరిగింది

అన్ని పోలింగ్ కేంద్రాలలోను పురుషులకన్నా స్త్రీలు ఎక్కువగా నిలబడ్డారు

మొత్తం 88 నియోజక వర్గాలుకాగా నాగాలాండ్ లో పోలింగ్ ఈ నెల 9వ తేదీనాడు ప్రారంభమైనది.

బ్రిటన్‌లో సింగరేణి గనుల అధికారుల పర్యటన

గని తవ్వకం పద్ధతుల పరిశీలన

లండన్ జనవరి 16

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కు చెందిన శ్రీ పి. ఎస్. పెమర్తి కర్, జె. ఎస్. సింగ్. ఎస్. చక్రవర్తి, ఫూరియా అగ్గిదిగి కాలరీ మేనేజరు శ్రీ వి. ఎస్. అయ్యరోలతో ప్రణాళిక సౌకర్యంతో బ్రిటన్ లో పర్యటించి అక్కడి గని తవ్వకం పద్ధతులను పరిశీలిచుతున్నారు

జనవరి 9వ తేదీన లాంకషైర్ లోని పార్క్ సైడ్ కాలరీని చూచినారువారు వారి పర్యటనని నవంబరులో ప్రారంభ మైనది వేల్స్. లాంకషైర్ లోని బొగ్గు గనులను చూచినారు ఫిబ్రవరిలో స్వదేశమునకు తిరిగివెళ్ళేము దు స్కాట్లాండ్ యార్క్ షైర్ లో పర్యటించుతారు

శ్రీ పెమర్తికర్ ఇట్లా చెప్పారు: "ఇండియాలో కొత్త గనులను అభివృద్ధి చేసి పాలకు 9 70 00 000ల టన్నుల బొగ్గును ఉత్పత్తిచేసే ప్రణాళికలున్నవి ఆలస్యమును పారిశ్రమికానికి విలుగా మారకుండా ఉండేటట్లు చేయడానికి తగిన పద్ధతులు".

పార్క్ సైడ్ కాలరీలోని పద్ధతులు తమకు చాలా సంతోషం కలిగించిన వన్నారు.

ఈ గనిలో 6 1/2 మైళ్ళ పొడవుగాలు పున్నవి మూడు అంతస్తులుగా 44 రైల్వే కూడలులున్నవి మూడు ఇంజన్ గా రేజ్ లున్నవి

"ఇది చాలా ఆధునికమైన గని" అన్నారు శ్రీ జస్టి

గని తవ్వకం పరికరములను తయారు చేసే సంస్థలను కూడా వారుచూచినారు

కలకత్తాలో పరిస్థితి మరికొంత మెరుగుదల

(1వ పేజీ తరువాయి)

నిబంధనలను తీసివేయ వచ్చని ముఖ్య మంత్రి అభిప్రాయ ప్రకటి చారు

నేటి సాయంత్రం వరకూ కలకత్తాలో 8-42 మంది నిర్బంధించినట్టు శాఖా వార్తల ద్వారా తెలుస్తున్నది

కర్ఫ్యూ వర్తించని ప్రాంతాలలో ట్రాములు బస్సులూ పోకల వేళలను పేటిలాగే రెండుసుండి పాటుగుగంటలకు పొడిగించారు రైలు విమాన సర్వీసులు మామూలుగానే పనిచేస్తున్నాయి

కర్ఫ్యూ మొదలు కాకముందే సిబ్బంది తమ ఇళ్ళకు చేరడానికి వీలుగా బాణిజ్య సంస్థలు పేడుకూడా త్వరగానే మూసివేసారు, అల్లరులు జరిగిన పెక్కు ప్రాంతాలలో దుకాణాలు వాణిజ్యసంస్థలు తెరచే ఉన్నాయి

రంజాన్‌కు ఏర్పాట్లు

నేడు ఆరంభమైన రంజాన్ పేడుకలు జరుపుకోవడానికి ఏర్పాట్లుచేసే విషయంపై కలకత్తాలోని అల్పసంఖ్యాక వర్గ ప్రతినిధులతో మూర్చుమ డల పేవాని కెప్టెన్ జె. ఎ. జనరల్ హెడ్ క్వర్టర్ బూస్ నేడు చర్చలు జరిపారు.

పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చినప్పటికీ రంజాన్ ప్రార్థనలకై కర్ఫ్యూ తీసివేయడం హానికరమని కాదని ఈ సమావేశంలో అంగీకరించారు

కలకత్తా ముస్లిం సమాజపు సంఘ కార్యదర్శి ఖాన్ బహదూర్ షేక్ మహమ్మదుఖాన్ నల్లోనామసీదు ఇమామ్ మహిమ్ ప్రభృతులుకూడా ఈ సమావేశానికి హాజరైనారు.

రంజాన్ ప్రార్థనలను ఇళ్ళలోనే జరుపుకోవలసినదిగా అల్పసంఖ్యాక వర్గ ప్రజలకు ఇమామ్ మహిమ్ విజ్ఞప్తి చేసారు ఎట్టి పరిస్థితులలోనూ శాంతి భద్రతల పునరుద్ధరణ అత్యావశ్యకమని ఆయన అన్నారు ఈ తీయత పరిస్థితి కాబాపు పూర్తిగా తిరిగి వెలకొనడానికి ప్రభుత్వం కలిసి దర్యలు గైకొన్నందుకు ఆయన కృతజ్ఞత ప్రకటించారు

నందాతో బోల్స్ చర్చలు

పశ్చిమ బెంగాల్ అల్లర్లకు లోనైన ప్రజలకు సహాయం అందజేసేవిషయంపై కేంద్ర హోమ్ మంత్రి శ్రీ జి. ఎల్. నందాతో అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ నేడు చర్చలు జరిపారు.

ఆహార ధాన్యాలను, వలసిన తదితర వస్తువులను సరఫరా చేయడానికి అమెరికా ప్రభుత్వం సిద్ధంగాఉన్నదని బౌల్స్ తెలిపారు.

బెంగాల్ లో ఆహార కొరత లేదని పాలకొరత ఉన్నదని శ్రీ నందా చెప్పినట్టు తెలుస్తున్నది

22వేల పౌనుల పాలపొడిని సరఫరా చేసే నిమిత్తం ఏర్పాట్లు చేయడానికి అమెరికా రాయబారి అంగీకరించారు.

ఊరేగింపు

ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ రాయకీయాన్ని కలకత్తాలో నేడు పాక్షికాంతి ఊరేగింపు జరిగింది. అతడి ఈ ఊరేగింపు మార్గాన్ని మార్చవలసి వచ్చింది

నగరంలో అల్లర్లు చెలరేగిన ప్రాంతాల గుండా పాకిస్తానీయులకై మధ్యాహ్నం ఒంటిగంట తరువాత ఒకటిన్నర మామ మెంట్ మండి ఈ ఊరేగింపు బయలుదేరింది 144 వ సెక్షన్ విధించిన ప్రాంతంలో ఊరేగింపు ప్రవేశించగానే సైనికులు లాఠీఛార్జీ అత్యంత రం తెలిపారు. అనుమతి లేని ఏ అనుచరుడు అక్కడి నుండి ఊరేగింపు పాకిస్తాన్ వెళ్ళింది. కానీ వెల్స్ స్ట్రీట్ కు చేరగానే అక్కడి మార్గాలు చిన్నవిగా ఉన్నందువల్ల నిర్ణీత మార్గాన్ని మార్చి ఊరేగింపు తిమకు వెళ్ళాలని కార్యకర్తలు నిర్ణయించారు ఎస్ ప్లనేడ్ మైదానం వద్ద ఈ ఊరేగింపు ఆగిపోయింది.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన సందర్భంలో ఈ నెల 23 వ తేదీన కూడా జరుగుతుంటే ఊరేగింపే జరుగుతుందని ఈ సందర్భంలో జరిగిన వరుస సంఘర్షణలు తీవ్రంగిస్తూ శ్రీ హుమాయూన్ కబీర్ అన్నారు కేంద్రమంత్రి పాఖెర్ కబీర్ తదితర ప్రముఖులు కూడా ఈ ఊరేగింపులో పాల్గొన్నారు వివిధ మతాల వారు విద్యార్థులు సర్వోదయ కార్యకర్తలు కళాకారులు రచయితలు మొదలైన వారు కూడా ఈ ఊరేగింపులో పాల్గొన్నారు

ఈ నెల 18న కాంగ్రెస్ యం.పి.ల చర్చ

కలకత్తా కల్లోలాలను గురించి చర్చించే నిమిత్తం ఈ నెల 18 వ పార్లమెంటు కాంగ్రెస్ పక్షాల సమావేశాన్ని ఏర్పాటుచేసారు. కేంద్రహోమ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఈ సమావేశంలో కలకత్తా పరిస్థితిని గురించి ప్రభుత్వ గైకొన్న చర్యలనుగురి చివివరిసారు

యూనివర్సిటీ ప్రాంతంలో నూతన అతిథిగృహానికి ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 16

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో మాతమంగా విశ్వాంతంచేసినఅతిథి గృహానికి ఇవ్వాళ సాయంత్రం కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ప్రేంకిరి పాల్ ప్రారంభోత్సవ జరుపుతూ విశ్వవిద్యాలయాలు ఇతర ప్రదేశంతో సంబంధం లేని వస్తువులుగా ఉండేకాలం దాటి పోయిందన్నారు

నూతన అతిథిగృహం సమాజానికి విశ్వవిద్యాలయానికి సహకారసూత్రం కాగలదనే ఆశాభావాన్ని శ్రీ ప్రేంకిరి పాల్ వ్యక్తంచేశారు

ఆయన ఉపన్యాసం కొనసాగిస్తూ యిలా యిలా అన్నారు

"ప్రపంచంలోని వివిధదేశాల భాషా చేతనలు ఇళ్ళకు పరిపస్తారు సాంస్కృతిక [illegible] గరిమ ప్రభృతులను [illegible] గృహం ఇతరదేశ ప్రతినిధులకు, విద్యార్థులకు ఇస్తుంది దేశంలోని వివిధప్రాంతాలలో నెలకొనిఉన్న విశ్వ విద్యాలయాలకు పోలిచూ చాయలకు సమాచార ప్రాంగణమై జాతీయ సమైక్యతకుదోహదం కలిగిస్తుంది"

ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలరు డాక్టరు డి. ఎస్. రెడ్డి సృజనాత్మక శక్తిని కాయకత్వ ప్రతిభని, శ్రీ కిరి పాల్ ప్రశంసిస్తూ విశ్వవిద్యాలయ అవసరతలలో పెక్కుమానవ సంస్థలు రూపొందిన పయనం వివరించారు డా॥ రెడ్డి పరిపాలనా సమర్థత యొక్క ప్రతిభాశాలంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం భారత దేశంలోని విశ్వవిద్యాలయాలలో అగ్రగామియై ప్రత్యేకస్థానం వహించిందని శ్రీ కిరి పాల్ చెప్పారు ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రతిష్ఠ విదేశాలలో కూడా ద్విగుణీకృతమైందని ఆయన అన్నారు. ఈ విశ్వవిద్యాలయాభ్యున్నతికి డాక్టర్ రెడ్డి గణనీయమైన సేవ పెక్కు సంవత్సరాల పాటు అందించాలనే ఆశాభావం ఆయన వ్యక్తపరిచారు.

హాజరయిన డాక్టరు రెడ్డి, విద్యా వేత్తయైన శ్రీ కిరి పాల్ కు స్వాగతం చెపుతూ, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఇదే ప్రథమ అతిథిగృహమని అన్నారు. అతిథిగృహ నిర్మాణానికి అర్థికసహాయం చేసినందుకు డాక్టరు రెడ్డి విశ్వవిద్యాలయగ్రాంటు కమిషన్ కు కృతజ్ఞతను తెలిపారు.

అతిథిగృహం విశ్వవిద్యాలయ ఇంజనీరు కార్యాలయం ప్రత్యేక బహుస్వల్ప వ్యయంతో 14 నెలల్లో నిర్మాణం చేశారు

విశ్వవిద్యాలయ ఇంజనీరు శ్రీ వి. రాఘవన్ వందనసమర్పణ చేశారు.

